అసంపూర్తిగా రోడ్డు విస్తరణ

- మెండోరాలో అసెంబ్లీ ఎన్నికల ముందు నిలిచిన పనులు
- ఇప్పటికీ ప్రారంభించని అధికారులు


మెండోరాలో నిలిచిన రోడ్డు పనులు

బాల్కొండ: మెండోరాలో చేపడుతున్న రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్, రోడ్డు పక్కన డ్రెయినేజీ పనులు ముందుకు సాగడం లేదు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు నిలిచిన పనులు ఇప్పటి వరకు ప్రారంభించలేదు. అసంపూర్తి పనులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అసలు పనులు ప్రారంభిస్తారో లేదోనని ఆందోళనను వారు వ్యక్తం చేస్తున్నారు.

రూ.4.5కోట్ల నిధులతో..

రోడ్డు వెడల్పు పనుల కోసం గత ప్రభుత్వం రూ.2.5 కోట్లను గత మార్చి నెలలో మంజూరు చేసింది. అదే నెలలో పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఏడాది కావస్తున్న ఇప్పటి వరకు పనులు పూర్తి కాలేదు. అలాగే సెంట్రల్ లైటింగ్, సీసీ డ్రెయినేజీ కోసం గత సెప్టెంబర్‌లో రూ. 2కోట్ల నిధులను మంజూరు చేశారు. అప్పుడే పనులు ప్రారంభించారు. కానీ ఇప్పటికీ పనులు అసంపూర్తిగానే ఉన్నాయి. మెండోరా మండల కేంద్రంలో అసలే రోడ్డు ఇరుకుగా ఉండటంతో రోడ్డు విస్తరణ కోసం ఇళ్ల మెట్లను కూడ తొలగించాల్సి వచ్చింది. కానీ పనులు అసంపూర్తిగా ఉండటం వల్ల ప్రస్తుతం వారు ఇళ్లలోకి వెళ్లడానికి కూడ తిప్పలు తప్పడం లేదు. కొన్ని చోట్ల సొంత ఖర్చుతో గ్రామస్తులు మెట్లను నిర్మించుకున్నారు. కానీ క్రాసింగ్‌ల వద్ద ఇప్పటికీ రోడ్డు పనులు పూర్తి కాలేదు. సెంటర్ లైటింగ్ నిర్మించిన డివైడర్ పనులు పూర్తయ్యాయి. కానీ నాణ్యత ప్రమాణాలు పాటించక పోవడంతో చూడటానికే అసహ్యంగా ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. మళ్లీ డివైడర్‌కు మరమ్మతులు చేస్తు సిమెంట్ పూత పూస్తున్నారు. సీసీ డ్రెయినేజీలు కూడా నాణ్యతలోపంతో నిర్మిస్తున్నట్లు ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి రోడ్డు పనులు, సెంట్రల్ లైటింగ్, డ్రెయినేజీలు నాణ్యతగా నిర్మించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం..

రోడ్డు వెడల్పు పనులు, సెంట్రల్ లైటింగ్ పనులు మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉంది. పనులు ప్రారంభించుటకు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. పనులు ఆలస్యం కాకుండ వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటాం.

– వినీత్, ఆర్అండ్‌బీ ఏఈఈ, బాల్కొండ

పోటీల్లో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

పెర్కిట్(ఆర్మూర్): విద్యార్థులు పోటీల్లో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి అన్నారు. ఆర్మూర్ మండలం చేపూర్ క్షత్రియ పాఠశాలలో గురువారం ఆర్మూర్ మండల అంతర పాఠశాలల క్రీడలు నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆటల్లో ఓటమి చెందిన వారు నిరుత్సాహ పడకుండా గెలిచిన వారిని స్ఫూర్తిగా తీసుకుని విజయం సాధించడానికి కృషి చేయాలన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే క్రీడలను ప్రారంభించారు. మార్చ్‌ఫాస్ట్‌లో ఆర్మూర్ మండలం మగ్గిడి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రథమ స్థానం, ఇస్సాపల్లి ద్వితీయ స్థానం, పిప్రి తృతీయ స్థానంలో నిలివగా ఎమ్మెల్యే బహుమతులను అందజేశారు. కోమన్‌పల్లి, క్షత్రియ పాఠశాలలకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. క్షత్రియ విద్యా సంస్థల చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్, ఎంఈవో రాజ గంగారాం, క్రీడల కన్వీనర్ చేతన కుమారి, కో కన్వీనర్ లక్ష్మీ నరసింహ స్వామి, గంగాధర్, దేవేందర్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి



బోధన్ ఆర్డీవో రాజేశ్వర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు.. ఆర్మూర్‌లో..

బోధన్/ఆర్మూర్‌టౌన్/మాక్లూర్: కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రూ. 2లక్షల పంట రుణమాఫీ హామీని రైతులందరికీ వర్తింపచేయాలని సీపీఎం నాయకులు కోరారు. ఈమేరకు గురువారం వారు బోధన్‌లో ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్‌కు వినతిపత్రం అందించారు. అలాగే మాక్లూర్‌లో తహసీల్దార్ సతీష్‌కు, అర్మూర్‌లో తహసీల్దార్ గజానన్‌కు స్థానిక నాయకులు వినతిపత్రం అందజేశారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.. మూడు విడతల్లో పంట రుణమాఫీ అమలు చేసినా చాలామంది రైతులకు రుణమాఫీ కాలేదని పేర్కొన్నారు. గత ప్రభుత్వం లాగా కాలయాపన చేసి రైతుల నమ్మకాన్ని పోగొట్టుకోవద్దని నాయకులు అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు శంకర్‌గౌడ్, గంగాధర్ అప్ప, ఎల్లయ్య, పోశెట్టి, నాగలక్ష్మి, మాక్లూర్ మండల కార్యదర్శి కొండ గంగాధర్, శీను, సుదర్శన్, ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్, ఎల్లయ్య, భూమన్న, అమీర్ ఖాన్, ఓంకార్, నవీద్, కిషన్, గణేష్ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం


ఆర్మూర్‌లో ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న హాకీ అసోసియేషన్ సభ్యులు


ఆలూర్‌లో..

సాక్షి, నెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో గురువారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా మండలాలు, గ్రామాల్లోని పలు విద్యాసంస్థల్లో హాకీ క్రీడాకారుడు, మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈసందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. ధ్యాన్‌చంద్ హాకీ క్రీడలో భారతదేశానికి ఎన్నో పతకాలు సాధించిపెట్టి, ప్రఖ్యాతిగాంచినట్లు తెలిపారు. విద్యార్థులు ధ్యాన్‌చంద్‌ను స్ఫూర్తిగా తీసుకుని క్రీడల్లో రాణించాలన్నారు. ఆర్మూర్‌లోని బాలుర ఉన్నత పాఠశాలలో నిజామాబాద్ హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో వెటరన్ మెన్, ఉమెన్ హాకీ టోర్నమెంట్ నిర్వహించారు. ఆర్మూర్‌లోని బాలుర పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆర్మూర్ నవనాథపురం ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయులను సన్మానించారు. హాకీ సంఘం ఉపాధ్యక్షుడు, జిల్లా వ్యాయమ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు విద్యాసాగర్‌రెడ్డి, లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.


వేల్పూర్‌లో


పోతంగల్‌లో..


బోధన్ పట్టణంలో..


మాణిక్‌బండార్‌లో ఆటలు ఆడుతున్న విద్యార్థులు


ఆర్మూర్‌లో హాకీ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు


ఆర్మూర్‌లో పీఈటీలను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

మహాసభలను జయప్రదం చేయాలి



బోధన్: పట్టణంలో ఈనెల 31న నిర్వహించనున్న వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మూడవ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని వేదిక జిల్లా గౌరవ అధ్యక్షుడు యేశాల గంగాధర్ తెలిపారు. పట్టణంలో గురువారం మహాసభ కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. గంగాధర్ మాట్లాడుతూ.. రేపు ఉదయం 10గంటలకు బోధన్‌లోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దివ్యాంగుల హక్కులు రక్షణ, సంక్షేమం, సమస్యల పరిష్కారం అంశాలపై చర్చ ఉంటుందని, తదనంతరం భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను రూపొందించుకుని ముందుకెళ్తామని వివరించారు. నాయకులు శ్రీనివాస్, సాయినాథ్, లక్ష్మణ్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

- వైభవంగా వాసవి కన్యకా పరమేశ్వరీ ఆలయ వార్షికోత్సవం



బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయం ప్రథమ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు కొత్త రవీందర్ గుప్తా, అధ్యక్షుడు గంజి వెంకటేశం, ప్రధాన కార్యదర్శి కంటాల రమేష్, కోశాధికారి పబ్బ మురళి, చిదుర ప్రదీప్‌గుప్తా ఉన్నారు.

ఏర్గట్లలో తెలుగుభాషా దినోత్సవం


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

మోర్తాడ్: ఏర్గట్ల మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో గురువారం తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా తెలుగు పండిట్ ప్రవీణ్ శర్మ, సాహిత్యాభిలాషి తాగూరి గంగాధర్‌లు విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, పద్యాలు, తెలుగులో మాట్లాడుదాం లాంటి పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. హెచ్ఎం కృష్ణాచారి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులపై దాడి సరికాదు


కార్మికులతో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్

బోధన్‌టౌన్(బోధన్): పట్టణాన్ని శుభ్రంగా ఉంచడానికి నిరంతరం కృషి చేసే పారిశుధ్య కార్మికులపై దాడి చేయడం సరికాదని కార్మిక సంఘాల నాయకులు మల్లేష్, శంకర్‌గౌడ్ అన్నారు. దాడిని నిరసిస్తు గురువారం పట్టణంలో నాయకులు, కార్మికులు ర్యాలీ నిర్వహించి, పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పట్టణంలోని ఆజాంగంజ్ ప్రాంతంలో కార్మికులు డ్రెయినేజీలను శుభ్రం చేస్తుండగా రత్నం హోటల్ సమీపంలోని లక్ష్మణ్ కుటుంబ సభ్యులు స్వరూప, కన్న కార్మికులు ఎల్లయ్య, సంతోష్‌లపై దాడి చేసి కర్రలతో కొట్టారన్నారు. కార్మికులపై దాడి చేసిన వారిని తక్షణమే శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్మికులపై దాడి చేసిన వారిని అదుపులోకి తీసుకున్నామని, వారిపై కేసునమోదు చేశామని సీఐ వీరయ్య కార్మిక సంఘాల నాయకులకు తెలిపారు. దీంతో వారు నిరసన విరమించారు. ఐఎఫ్‌టీయూ, సీఐటీయూ నాయకులు జవాన్లు గ్యాబ్రియల్, గోపి, గంగారాం, రాజు, కార్మికులు గంగామణి, సాయమ్మ, పోశెట్టి, అబ్బయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

మహిళల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి



నందిపేట్ (ఆర్మూర్): ప్రతిఒక్కరూ మహిళల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని ఎస్సై హరిబాబు అన్నారు. మండలకేంద్రంలోగల శ్రీసాయి జూనియర్, డిగ్రీ కళాశాలలో గురువారం షీటీం ఆధ్వర్యంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ.. ఎవరైనా విద్యార్థినులు, ఉద్యోగినులు, మహిళలపట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, ఈవ్‌టీజింగ్, వేధింపులకు గురైతే షీటీం నెంబర్ 8712659795కు, డయల్ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. క్యూఆర్ కోడ్ ద్వారా షీటీం వారికి ఫిర్యాదు చేసే విధానాన్ని వివరించారు. హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, షీటీం కానిస్టేబుళ్లు, విగ్నేష్, సుమతి, శ్రీనివాస్, కళాశాల డైరెక్టర్ నాగ సురేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని సకాలంలో పూర్తి చేయాలి



రుద్రూర్: బీజేపీ సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని సకాలంలో పూర్తి చేయాలని బాన్సువాడ నియోజకవర్గం కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్, మండల ఇన్‌చార్జి మోహన్‌రెడ్డి అన్నారు. రుద్రూర్‌లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. వచ్చే నెల 2నుంచి బీజేపీ సభ్యత్వ నమోదు ప్రారంభమవుతుందని, ప్రతి గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించాలని సూచించారు.హరికృష్ణ, గజేందర్, సాయినాథ్, పార్వతి మురళి, రాజారామ్, శానం బాలు పాల్గొన్నారు.

వేల్పూర్ మండలంలో..

వేల్పూర్: మండల కేంద్రంలో గురువారం బీజేపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కన్వీనర్ మల్కన్నగారి మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. వచ్చే నెలలో చేపట్టబోయే బీజేపీ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలన్నారు. ఏలేటి రమేశ్‌రెడ్డి, భానుచందర్, నర్సారెడ్డి, నగేశ్, రమేశ్‌రెడ్డి, లింగన్న, రాజు ఉన్నారు.

రుణమాఫీ రాని రైతుల వివరాల నమోదు



కమ్మర్‌పల్లి: మండలంలోని నాగాపూర్‌లో గురువారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రుణమాఫీ రాని రైతుల వివరాలను సేకరించారు. రేషన్‌కార్డు లేని రైతు కుటుంబ సభ్యుల వివరాలను అధికారులు మొబైల్ యాప్‌లో నమోదు చేసుకున్నారు. 25మంది రైతుల వివరాలను నమోదు చేసుకున్నారు. ఏవో రమ్య, ఏఈఓ రమేష్ పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచాలి




నందిపేట్(ఆర్మూర్): ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని వైద్యశాఖ సిబ్బంది తెలిపారు. నందిపేట పీహెచ్‌సీ పరిధిలోని వెల్మల్, నందిపేట గ్రామాల్లో గురువారం వైద్య సిబ్బంది ఇంటింటికీ తిరుగుతూ సర్వే నిర్వహించారు. డెంగి సోకిన రోగుల ఇంటికి వెళ్లి తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. నందిపేటలోని ఎస్సీ హాస్టల్, సూర్యోదయ పాఠశాలను సందర్శించి సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. గ్రామ కార్యదర్శులకు పరిసరాల శుభ్రత కోసం తీసుకోవలసిన చర్యలను వివరించారు. వైద్యులు ప్రవీణ్, సీహెచ్‌వో దేవన్న, పీహెచ్ఎన్ పద్మావతి, సూపర్‌వైజర్ భాస్కర్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

రుద్రూర్‌లో విద్యార్థుల ర్యాలీ

రుద్రూర్: మండల కేంద్రంలో గురువారం ఫుడ్ సైన్స్ టెక్నాలజీ కళాశాల విద్యార్థులు టోబాకో ఫ్రీ యూత్ క్యాంపెయిన్‌లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులు పట్టుకొని ర్యాలీ నిర్వహిస్తూ, స్థానికులకు పోగాకు వల్ల కలిగే అనర్థాలను వివరించారు. అధికారులు వెంకట్‌రెడ్డి, సాయిప్రసాద్ ఉన్నారు.

కేసీఆర్‌తో వేముల భేటీ



వేల్పూర్: బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌తో మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి గురువారం భేటీ అయ్యారు. ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో మర్యాదపూర్వకంగా కలిసి ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు తెలిసింది.

సంక్షిప్తం

విద్యార్థులకు టై, బెల్ట్‌ల అందజేత

మాక్లూర్: మండలంలోని గొట్టిముక్కల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గురువారం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు యాట ప్రతాప్ టై, బెల్ట్‌లను అందజేశారు. హెచ్ఎం సచ్చితానందం, వీడీసీ సభ్యులు రాజేశ్వర్, సాయిరెడ్డి, రాజారాంలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మాక్లూర్: మండలంలోని చిక్కిలి గ్రామానికి చెందిన వంశీ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. గురువారం బాధిత కుటుంబ సభ్యులను జెడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు పరామర్శించారు. మానికేశ్వరరావు, రమణారావు లు ఉన్నారు.

వేల్పూర్: మండలంలోని పచ్చలనడ్కుడ గ్రామంలో ఇటీవల మహేష్ మృతిచెందగా, గురువారం బాధిత కుటుంబాన్ని రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకెట అన్వేష్‌రెడ్డి పరామర్శించారు. వారి కుటుంబానికి రూ. 25 వేల ఆర్థిక సహాయం అందించారు. గడ్డం నర్సారెడ్డి, గుడాల మోహన్, గంగాధర్, సొసైటి డైరెక్టర్ నర్సారెడ్డి, లింగేశ్వర్, రాజశేఖర్, నెహ్రూ, చిన్న ముత్తెన్న తదితరులు ఉన్నారు.

పోతంగల్‌లో వైద్యశిబిరం



రుద్రూర్: పోతంగల్‌ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో వృద్ధాప్య వైద్య శిబిరం నిర్వహించారు. పలువురికి వైద్యులు పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. ఆయుష్ జిల్లా ఇన్‌చార్జి నారాయణరావు, వైద్యులు రాధిక, కరణ్, వెంకటేష్, శ్రావ్య, సిబ్బంది సుజాత, సావిత్రి, పురుషోత్తం ఉన్నారు.

నాగేపూర్‌లో..

నవీపేట: మండలంలోని నాగేపూర్‌లో వైఆర్‌జీ కేర్, చైల్డ్ ఫండ్ ఇండియా ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. రోగులను వైద్యులు పరీక్షించి మందులు పంపిణీ చేశారు. సభ్యులు వడ్డే రవి, సుభాష్ పాల్గొన్నారు.

క్రీడా దుస్తుల పంపిణీ

మోర్తాడ్: మోర్తాడ్‌లోని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా క్రీడా దుస్తులను డీసీసీ కార్యదర్శి గిర్మాజి గోపి పంపిణీ చేశారు. హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్సైకి సన్మానం

మోర్తాడ్: ఏర్గట్ల ఎస్సై రామును గురువారం బీజేపీ నాయకులు సన్మానించారు. పార్టీ మండల అధ్యక్షుడు ఏలేటి నారాయణరెడ్డి, నాయకులు గంగేశ్వర్, సురేష్‌రెడ్డి, దండబోయిన సంజీవ్, శంకర్, క్యాతం మహిపాల్ పాల్గొన్నారు. అలాగే మోర్తాడ్ ఎస్సై విక్రమ్ భూపల్లిని మోర్తాడ్ వీడీసీ సభ్యులు సత్కరించారు. వీడీసీ ప్రతినిధులు జక్కం అశోక్, రాజేందర్, రాజేశ్వర్, పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

అట్టహాసంగా వెల్‌కమ్ పార్టీ

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని పద్మశాలీ కల్యాణ మండపంలో గురువారం శ్రీభాషిత జూనియర్ కళాశాల వెల్‌కమ్ అట్టహాసంగా నిర్వహించారు. కార్యక్రమంలో భీమ్‌గల్ సీఐ నవీన్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం విద్యార్థులు నృత్యాలతో సందడి చేశారు. ప్రిన్సిపాల్ రాజశేఖర్, డైరెక్టర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

డొంకేశ్వర్(ఆర్మూర్): మండలంలోని తొండాకూర్ గ్రామ శివారులో హనుమాన్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి గురువారం భూమిపూజ నిర్వహించారు. వీడీసీ సభ్యులు అల్లరి దేవేందర్, జెల్ల చిన్నయ్య, జంగం లింగమయ్య పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

మాక్లూర్: మండలంలోని మానిక్‌బండార్ చౌరస్తా వద్ద గురువారం ఐఎఫ్‌టీయూ మహాసభల కరపత్రాలను సంఘ నాయకులు ఆవిష్కరించారు. వచ్చే నెల 1,2 తేదీలలో మహారాష్ట్రలో మహాసభల నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. నాయకులు దుడ్డు గంగాధర్ శంకర్, రామకృష్ణ, అబ్బయ్య, మారుతి, అనిల్, ప్రశాంత్‌లు పాల్గొన్నారు.


అమర వీరుల సంస్మరణ సభ

బోధన్: ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామంలో గురువారం సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ఆధ్వర్యంలో విద్యుత్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ.. అమరవీరుల పోరాట స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమలు కోసం పోరాడాలని పిలుపు నిచ్చారు. రాజేశ్వర్, గంగాధర్, శ్రీపతి మల్లేష్, రవి, సంతోష్, హనుమంతు, ఈశ్వర్, దీపక్ ఉన్నారు.

ఎడపల్లిలో వైద్య శిబిరం

బోధన్: ఎడపల్లిలోని సాయిబాబా ఆలయ అన్నప్రసాద కేంద్రంలో గురువారం నుంచి సెప్టెంబర్ 4వరకు ఆక్యుప్రెషర్, మాగ్నెటిక్, వైబ్రేషన్ చికిత్సా, వైద్య శిబిరం కొనసాగుతుందని ప్రోగాం చైర్మన్ వెంకటేశ్వరశర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు ఏడు రోజుల చికిత్స కోసం రిజిస్ట్రేషన్‌కు రూ. 200 రుసుం చెల్లించాల్సి ఉంటుందని వివరించారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



బోధన్‌టౌన్(బోధన్): బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి, అయేషా ట్రస్ట్ అధినేత్రి అయేషా ఫాతీమా జన్మదినం సందర్భంగా గురువారం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బీఆర్ఎస్ నాయకులు బ్యాగులు పంపిణీ చేశారు. కౌన్సిలర్లు సుధారాణి, గంగారాం, రవిందర్ ఉన్నారు.

అంబులెన్స్ వితరణ

భీమ్‌గల్: ముచ్కూర్ గ్రామంలోని ప్రభుత్వ ఆస్పత్రికి శనిగరం నవీన్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డిలు తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గురువారం అంబులెన్స్‌ను విరాళంగా అందించారు. గ్రామ ప్రజలకు తమవంతుగా సహాయం చేయడం సంతోషంగా ఉందని అన్నారు.

'రుణమాఫీ' కుటుంబ నిర్ధారణ సర్వే

బోధన్: ఎడపల్లి మండలంలోని ఠానాకలాన్ గ్రామంలో గురువారం వ్యవసాయశాఖ అధికారులు రుణమాఫీకి సంబంధించి రైతు కుటుంబ నిర్ధారణ సర్వే నిర్వహించారు. రెండు రోజుల నుంచి రైతు కుటుంబ వివరాలు సేకరించి నమోదు చేసుకుంటున్నారు. శుక్రవారం జైతాపూర్‌లో సర్వే నిర్వహించనున్నట్టు ఏవో సిద్దిరామేశ్వర్ తెలిపారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

బోధన్‌టౌన్(బోధన్): ఏబీవీపీ పట్టణ నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. పట్టణ ప్రధాన కార్యదర్శిగా నూనెల కూనాల్, నగర ఉపాధ్యక్షులుగా నరేష్, ప్రణయ్, మనోజ్, శ్రీధర్, సంయుక్త కార్యదర్శులుగా రవితేజ, శివసాత్విక్, రామ్, వివేక్ ఎన్నికయ్యారు.

చోరీకి గురైన ఫోన్ల రికవరీ

బోధన్‌టౌన్(బోధన్)/బోధన్: బోధన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో చోరీకి గురైన ఫోన్లను గురువారం రికవరీ చేసినట్లు సీఐ వీరయ్య తెలిపారు. నాగన్‌పల్లి గ్రామంలో ఒకరి ఫోన్‌ను రికవరీ చేసినట్లు ఎస్సై మచ్చేందర్‌రెడ్డి తెలిపారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 –	డిమోంటి కాలనీ (తెలుగు) - 10.00, 7.35, మారుతీ నగర్ సుబ్రహ్మణ్యం (తెలుగు) - 1.05, తంగలాన్ (తెలుగు) 4.15, స్త్రీట్-2 (హిందీ) 10.40
స్క్రీన్-2 –	సరిపోదా శనివారం (తెలుగు)- 11.30, 3.00, 6.00, 10.00
స్క్రీన్-3 –	ఆయ్ (తెలుగు) - 12.05, కమిటీ కుర్రోళ్లు (తెలుగు) - 3.10, 9.30
స్క్రీన్-4 –	సరిపోదా శనివారం (తెలుగు)- 11.00, 2.30, 6.00, 9.30

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతాఏషియన్) నిజామాబాద్

స్క్రీన్-1	ఆయ్ (తెలుగు) - 10.20, 4.20, 10.30 తంగలాన్ (తెలుగు) 1.20, 7.20
స్క్రీన్-2	డిమోంటి కాలనీ-2 (తెలుగు) - 10.25, 10.20, స్త్రీట్-2 (హిందీ) - 1.30, కమిటీ కుర్రోళ్లు (తెలుగు)-4.30 మారుతీనగర్ సుబ్రహ్మణ్యం (తెలుగు) - 7.30
స్క్రీన్-3	స్త్రీట్-2 (హిందీ) - 10.20, 10.20, మారుతీనగర్ సుబ్రహ్మణ్యం (తెలుగు) - 1.20, డిమోంటి కాలనీ-2 (తెలుగు) - 4.20, డబుల్ ఇస్మార్ట్ (తెలుగు) 7.10

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్) నిజామాబాద్

స్క్రీన్-1	స్త్రీట్-2 (హిందీ) -10.00, 4.30, 10.50, కమిటీ కుర్రోళ్లు (తెలుగు) - 1.15, 7.45
స్క్రీన్-2	ఏలియన్ రోములస్ (తెలుగు) - 10.15, ఆయ్ - 1.00, తంగలాన్ - 4.05, స్త్రీట్ -2 (హిందీ) - 7.25, మారుతీనగర్ సుబ్రహ్మణ్యం - 10.40
స్క్రీన్-3	డిమోంటి కాలనీ-2 (తెలుగు) - 10.20, 4.40, 10.30, స్త్రీట్-2 (హిందీ) - 1.25, ఏలియన్ రోములస్ (ఇంగ్లీష్) - 7.45
స్క్రీన్ -4	వెడింగ్ డైరీస్ (తెలుగు)-10.55, మారుతీ నగర్ సుబ్రహ్మణ్యం (తెలుగు) - 1.35, 7.40, రేవు (తెలుగు)-4.45, ఇంద్ర (తెలుగు) - 10.50
దేవి	తంగలాన్ (తెలుగు)
నటరాజ్	కమిటీ కుర్రోళ్లు (తెలుగు)
విజయ్	మిస్టర్ బచ్చన్ (తెలుగు)
లలితామహాల్	డబుల్‌ఇస్మార్ట్ (తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	74,600	వెండి (కిలో)	90,500
22 క్యారెట్స్	68,635		

– నిజామాబాద్ బిజినెస్